# Launch of brochure outlining India's priorities as part of campaign for UNSC elected seat

05 June 2020

---

## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యూఎన్ఎస్సీ)లో సభ్యత్వం దక్కినందుకు ప్రచారంలో భాగంగా భారత దేశ ప్రాధాన్యతలను వివరించే బ్రోచర్ విడుదల

**జూన్ 05, 2020**

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సభ్యత్వం కోసం 2020 జూన్ 17న జరిగే ఎన్నికల్లో గెలుపు కోసం ప్రచార కార్యక్రమానికి సంబంధించి భారత ప్రాధాన్యతలను తెలియజేసే బ్రోచర్‌ను విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ నేడు విడుదల చేశారు.

ఆసియా-పసిఫిక్ గ్రూప్ ప్రతిపాదించిన ఏకైక దేశంగా, భారత అభ్యర్థిత్వానికి ఆమోదముద్ర పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయి. ఒకవేళ అదే జరిగితే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు ఎనిమిదో విడత సభ్యత్వం లభించినట్లవుతుంది. ఈసారి రెండేళ్ల కాల వ్యవధి ఉండే సభ్యత్వం 2021 జనవరి నుంచి ప్రారంభమవుతుంది.

ప్రపంచ శాంతి మరియు భద్రతకు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో భద్రతా మండలి ఎదుర్కొంటూ వస్తున్న సంప్రదాయ సవాళ్లు మరియు ఎదుర్కొనబోయే కొత్త సవాళ్ల గురించి ఈఏఎం తన వ్యాఖ్యల్లో ప్రస్తావించారు.

ప్రస్తుత కోవిడ్-19 మహమ్మారి వల్ల స్థానిక, ప్రాంతీయ, అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడంలో దేశాల సామర్థ్యాలు పరిమిత స్థాయికి కుదించుకుపోవడంతో పాటు అంతర్జాతీయ ఆర్థిక మరియు రాజకీయ పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారాయని ఆయన తెలిపారు.

మితవాద దేశంగా, చర్చలకు ప్రాధాన్యమిచ్చే దేశంగా, అలాగే అంతర్జాతీయ చట్టాలను గౌరవించే దేశంగా దీర్ఘకాలికంగా భారత్ పోషిస్తున్న పాత్ర గురించి డా. జైశంకర్ ప్రస్తావించారు. మండలిలో రెండేళ్ల సభ్యత్వానికి ఎన్నికైన తర్వాత అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించి ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత సైద్ధాంతిక విధానాల గురించి భారత విదేశాంగ శాఖ ప్రస్తావించబోయే అంశాలను ఆయన పేర్కొన్నారు. మంత్రి ఆవిష్కరించిన

ప్రాధాన్యత పత్రం బ్రోచర్‌లో, భారత కీలక ప్రాధాన్యతల గురించి ఈ కింది అంశాలు ఉన్నాయి:

i. పురోగతికి కొత్త అవకాశాలు
ii. అంతర్జాతీయ ఉగ్రవాద నిర్మూలనకు సమర్ధమంతమైన చర్యలు
iii. బహుళపక్ష వ్యవస్థను సంస్కరించడం
iv. అంతర్జాతీయ శాంతి, భద్రతల విషయంలో సమగ్రమైన విధానం
v. పరిష్కార మార్గాలకు చోదకంగా మానవీయ కోణంలో సాంకేతికతను ప్రోత్సహించడం

ప్రధాన మంత్రి నిర్దేశించినట్లుగా ‘అయిదు ఎస్’లతో భారత విధానం ఉండబోతోంది. అవి:

- సమ్మాన్ (గౌరవం),
- సంవాద్ (చర్చ),
- సహయోగ్ (సహకారం), మరియు
- శాంతి (శాంతి)
- సమృద్ధి (శ్రేయస్సు) విశ్వ శ్రేయస్సుకు అనువైన పరిస్థితులు కల్పించడం

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో ఈ దఫా సభ్యత్వ కాలావధిలో ఎన్. ఓ. ఆర్. ఎం. ఎస్: సంస్కరించిన బహుళపక్ష వ్యవస్థ కోసం కొత్త విధానం సాధించాలన్నదే భారత లక్ష్యంగా ఉంటుంది.

**న్యూఢిల్లీ; జూన్ 05, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.